ఈనాడు
హనుమకొండ
శనివారం జనవరి 20, 2024


# టెక్నోజియాన్.. యువతరం జోష్



అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో రాముడి జెండాతో బ్లూటూత్ కనెక్టివిటీ కంట్రోల్ ద్వారా దేశం మొత్తం చుట్టేస్తున్న వాహనాన్ని ప్రదర్శిస్తున్న దిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాల పదోతరగతి విద్యార్థి శ్రీచరణ్.

## అంధులను అప్రమత్తం చేస్తుంది..



స్మార్ట్ బజర్ బ్లైండ్ స్టిక్‌ను ప్రదర్శిస్తున్న దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి విద్యార్థి మన్విత్.. కళ్లు లేని వారు ఒకచోట నుంచి మరొకచోటికి వెళ్లాలంటే ఎవరో ఒకరి సాయం తప్పనిసరి.. స్మార్ట్ బజర్ బ్లైండ్ స్టిక్‌లో వినియోగించిన సాంకేతికతతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఒక చోట నుంచి మరొక చోటికి సురక్షితంగా వెళ్లొచ్చు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
హనుమకొండ
HANUMAKONDA
శనివారం 20 జనవరి 2024


## విద్యార్థులకు ప్రత్యేకంగా..

ఈ టెక్నోజియాన్‌లో నిట్ విద్యార్థులే కాకుండా పాఠశాల విద్యార్థులు సైతం తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఆయా సైన్స్‌ఫేయిర్లలో ప్రదర్శించిన తమ ఎగ్జిబిట్లను టక్నోజియాన్‌లో కూడా ప్రదర్శించేందుకు అవకాశం కల్పించారు. నిట్ విద్యార్థులతో పోటీ పడేలా వీరి ఎగ్జిబిట్లు ఉన్నాయి.

